# **First Endoscopic spine OP at AIIMS.**

# First endoscopic spine op at AIIMS

DC CORRESPONDENT
HYDERABAD, SEPT. 14

AIIMS Bibinagar completed its first cadaveric hands-on endoscopic spine surgery two-day workshop, which concluded on Sunday. The event showcased advancements in minimally invasive spine surgery in India.

The workshop brought together experts in spine surgery, to provide in-depth lectures, live demonstrations, and cadaveric hands-on training. The programme offered young surgeons and trainees an opportunity to gain practical exposure to modern endoscopic techniques.



Doctors perform surgery at AIIMS Bibinagar on Sunday. — *DC*

Dr Pankaj Kandwal, head of orthopaedics, AIIMS Rishikesh; and additional professor Dr Vivek Shankar, AIIMS Delhi; participated in the event. Other faculty included Dr Sukumar Sura, Dr Gaurav Chamle.

ఈనాడు
epaper.eenadu.net

# ఎయిమ్స్‌లో వెన్నెముక శస్త్రచికిత్సపై కార్యశాల



ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీపై అవగాహన కల్పిస్తున్న నిపుణులు

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్‌లో హ్యాండ్స్ ఆన్ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ కార్యశాలను శని, ఆదివారం నిర్వహించారు. రుషికేశ్ ఎయిమ్స్ ఆర్థోపెడిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ పంకజ్ కండ్వాల్, దిల్లీ ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ శంకర్ వెన్నెముక శస్త్రచికిత్సపై శిక్షణ అందించారు. ఆధునిక ఎండోస్కోపిక్ పద్ధతులపై అవగాహన కల్పించారు. డాక్టర్లు సుకుమార్ సూరా, గౌరవ్ చామ్లే, అహుజా తమ అనుభవాలను పంచుకున్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీలు నిర్వహించడమే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న స్పైన్ సర్జన్లకు బోధించేందుకు చొరవ తీసుకున్న డాక్టర్ సయ్యద్ ఇఫ్తికర్, డాక్టర్ శ్రీకాంత్‌ను ప్రశంసించారు. కార్యశాలలో దేశవ్యాప్తంగా 30 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతాసింగ్ నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో డీన్ ఆఫ్ అకాడమిక్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిషేక్ అరోరా, ఆర్థోపెడిక్స్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, అనాటమీ విభాగం హెచ్‌ఓడీ అదనపు ప్రొఫెసర్ మృదుల పాల్గొన్నారు.

Date : 15/09/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI )
PageNo : 01

వార్త
15 Sep 2025 - Page 9

# బీబీనగర్ ఎయిమ్స్‌లో ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీపై వర్క్‌షాప్

<u>*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*</u>

బీబీనగర్ ఎయిమ్స్‌లో వర్క్ షాప్ నిర్వహించినట్లు ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. ఈ వర్క్‌షాప్ భారతదేశంలో మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ సర్జరీ శిక్షణను ముందుకు తీసుకెళ్లడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని రెండు రోజుల వర్ షాప్ వెన్నెముక శస్త్రచికిత్సలో ప్రముఖ నిపుణులతో పాటు ప్రముఖ జాతీయ అధ్యాపకులను ఒకచోట చేర్చి, లోతైన ఉపన్యాసాలు, ప్రత్యక్ష ప్రదర్శనలు, కాడవెరిక్ హ్యాండ్స్ ఆన్ శిక్షణను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో యువ సర్జన్లు శిక్షణార్థులకు ఆధునిక ఎండోస్కోపిక్ పద్ధతులను నేర్చుకోవడానికి, ఇది వారి క్లినికల్ నైపుణ్యం, విద్యా జ్ఞానాన్ని పెంచుతుందన్నారు. ఎయిమ్స్ రిషికేశ్‌లోని ఆర్థోపెడిక్స్ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ పంకజ్ కంద్వాల్, ఎయిమ్స్ ఢిల్లీలోని అదనపు ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ శంకర్ వంటి ప్రఖ్యాత నిపుణులు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని తమ తమ సూచనలు అందజేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్ సూర, డాక్టర్ గౌరవ్ చామ్లే, డాక్టర్ కౌస్తభ్ అహుజా, డీన్ ఆఫ్ అకడమిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిషేక్ అరోరా, ఆర్థోపెడిక్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.



సాక్షి

# ఎయిమ్స్‌లో వెన్నెముక శస్త్రచికిత్సపై వర్క్‌షాప్

**బీబీనగర్:** బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో వెన్నుముక శస్త్రచికిత్సపై వైద్య విద్యార్థులకు రెండు రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించారు. శనివారం వెన్నెముక సర్జరీ చేసే విధానంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి రిషికేష్ మాట్లాడుతూ.. వెన్నెముక సర్జరీలో ఆధునిక చికిత్స విధానాలపై, ఎండోస్కోపీ పద్ధతులపై వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆర్థోపెడిక్ సర్జరీలపై వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ నితిన్ అశోక్‌జాన్, మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ ఆరోరా, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ మహేశ్వర్ లక్కిరెడ్డి పాల్గొన్నారు.

15/09/2025 | Yadadri District | Page : 8
Source : https://epaper.sakshi.com/